
# సుబ్బారావు రెండో ఆశయం



సుబ్బారావుకి రెండే రెండు ఆంతరం మయిన ఆశయాలున్నాయి. ఒకటి లా కావటం. అది అసంభవమని అతని ఫా డాక్టర్ ఏనాడో తేల్చివేసాడు. ఆ దిగులు అతను నానాటికీ పూచిక పుల్లలా ఆ తున్నాడు, లావు కావాలనుకోవటం ఆశయం? అని కొంతమంది నవ్వుకోవ కాని సుబ్బారావు అభిప్రాయంలో లా ఓ హోదా! అంతస్తుకీ, అభ్యుదయా ఓ చిహ్నం! అందుకే లావొక్కింత లేకపోవటం అతని మొదటి నిరాశ. సుబ్బారావు రెండో ఆశయం మరీ మైంది. దాన్ని గురించే ఈ కథ.

"అయ్యా, సుబ్బారావుగారు తమరే? నేను ఇన్‌కంటాక్స్ ఇన్‌స్పెక్టర్‌నండీ."

సుబ్బారావు చేతుల్లోని వార్తా పత్రిక క్రింద పడ్డది. ఆ వచ్చిన వ్యక్తి వైపు గుడ్లప్పగించి చూసాడు. అలా నిలువు గుడ్లతో తనవైపు చూస్తున్న సుబ్బారావు వైపు ఇన్‌స్పెక్టర్ జాలిగా చూసాడు. సుబ్బారావు కొంచెం తేరుకుని "ఏ సుబ్బారావండీ?" అని అతని వైపు కొంచెం ఆశగా చూస్తూ అడిగాడు.

"రెవెన్యూ ఆఫీసులో పనిచేసే సుబ్బారావుగారు."

సుబ్బారావు ఒక్క ఉదుటున లేచి నిల పడి "ఆఁ-ఆఁ-నేనే నండీ, ఇలా దయ చెయ్యండి. కూర్చోండి సార్." అని మర్యాద చేశాడు. ఇన్‌స్పెక్టర్ తాపీగా కూర్చుని ఏవో కాగితాలు తీసి చూస్తూ "మీ జీతం వివరాలు మీ ఆఫీసు వారు మాకు పంపారండీ. మీరు ఆదాయపు పన్ను శాఖ పొలిమేరలో అడుగు పెట్టేశారండీ సుబ్బారావుగారూ." అని చిరునవ్వు నవ్వాడు.

సుబ్బారావు నోరు తెరుచుకుని ఇన్‌స్పెక్టర్ వైపు చూడసాగాడు. ఆ క్రితం సంవత్సరం అతనికి ఓ చిన్న ప్రమోషన్ వచ్చింది. కరువు భత్యం పెరిగింది. కానీ ఆ పెరుగుదలకి తనని ఇన్‌కంటాక్స్ ఆఫీసులోకి తోసేటంత శక్తి ఉందని తను అనుకోలేదు. "థ్రిల్లింగ్" అని అరిచాడు సుబ్బారావు.

ఇన్‌స్పెక్టర్‌కి అతని రియాక్షన్ అర్థం కాలేదు. పన్ను పడుతుందని వినేసరికి ఆ దిక్కుపలచని మధ్య తరగతి కుటుంబీకుడు తట్టుకోలేక తలకిందులయాడేమోనని కొంచెం అనునయంగా అన్నాడు. "మీ ఆదాయం పన్ను పరిధిలోకి వచ్చినా, చట్ట ప్రకారం కొన్ని మినహాయింపులు అనుమతిస్తారు. ఇవ్వాళ సాయంకాలం ఇన్‌కంటాక్స్ ఆఫీస్ ఆవరణలో ఆఫీసర్‌గారు మీటింగ్ ఏర్పాటుచేశారు. కొత్త అసెసీలు దాఖలు చెయ్యవలసిన రిటర్న్లు ఎలా పూర్తి చెయ్యాలో మీటింగులో చెబుతారు. మీరు తప్పక రండి."

"కొత్త అసెసీలు!" ఆ తర్వాత మాటలు సుబ్బారావుకి వినిపించలేదు. తనూ ఇన్‌కంటాక్స్ అసెసీ అయాడు! అద్భుతం. సుబ్బారావు వదనం కళకళలాడింది. అతను చప్పున లేచి ఇన్‌కంటాక్స్ ఇన్‌స్పెక్టర్‌తో కరచాలనం చేస్తూ "థాంక్యూ సార్" అన్నాడు.

ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు ప్రవర్తన చూసి కొంచెం అయోమయంలో పడ్డాడు. "ఒరే బాబూ, ఇన్‌స్పెక్టర్‌గారికి కాఫీ పట్రా" ఆర్డర్ వేశాడు సుబ్బారావు.

"అబ్బే, వద్దండీ." అని ఇన్‌స్పెక్టర్ మొహమాట పడ్డాడు. "అదేమిటి సార్. నేను అసెసీ అయిన సందర్భంలో ఇచ్చే ఈ చిన్న పార్టీ వద్దనకండీ, ప్లీజ్." బ్రతి

ఇన్‌కంటాక్స్ అసెసీ కా౹ ౹నే సుబ్బారావు ఆశయాన్ని ఆశ అనలేము. 'టాక్స్ పడని ఆదాయమూ ఓ ౹దాయమేనా? అలాంటి ఆదాయం తెచ్చే ఉద్యోగమూ ఓ ఉద్యోగమేనా' ౹ ౹ సుబ్బారావు మాటలూ నిజమే. తీరా తను అసెసీ కావడానికీ, తన ౹శ్నినాటి నుంచీ వాడబడుతూ, నమ్మకమైన బంట్రోతులా ఉంటున్న పాత ౹కిలుకీ లంకె పడేసరికి సుబ్బారావుకి ఆ డొక్కు సైకిలుపై కోపం రమ్మం౹ ౹ రాదూ మరి!—

హితశ్రీ

మాటతున్నట్లుగా అన్నాడు సుబ్బా౹ వు. పన్ను పడ్డదని కోపంతో వ్యంగ౹ ౹గా మాట్లాడుతున్నాడని ఇన్‌స్పెక్టర్ ౹వ్వు కున్నాడు. జాలిగా అతని వైపు చు౹ ౹డు "సంచితం అనుభవించక తప్పుతు౹ ౹దా! ఆదాయం అన్న తరువాత ఎప్పుడో ౹న్న పడకుండా వుంటుందా! ఆదాయం ౹రిగే ప్రతి మనిషికీ అది తప్పదండీ" అ౹ ఆ చూపుల అర్థం.

"ఇన్‌స్పెక్టర్‌గారూ, మీతో ఎ౹ ౹కు చెప్పకపోవాలి. ఇన్‌కంటాక్స్ ౹ ౹సెసీ కావటం నా జీవితాశయాల్లో ఒక౹ ౹డీ. దేవుడు చల్లగా చూసి, ఇన్నాళ్ళక౹ అది నెరవేరింది," అన్నాడు సుబ్బా౹ ౹వు సంతోషస్వాంతుడై.

ఇన్‌స్పెక్టర్ తెల్లబోయి, ' ౹రు వింతగా మాట్లాడుతున్నారే!" అన్నా౹

"ఏంతేముందండీ! టాక్స్ పడని ౹దా యం కూడా ఓ ఆదాయమేనా! అ౹ ౹టి ఆదాయం తెచ్చే ఉద్యోగం కూ౹ ఓ ఉద్యోగమేనా! సుమతీ శతకకారుడు ౹ప్పి నట్లు అలాంటి ఉద్యోగాన్ని గ్ర౹ ౹న విడువంగవలయు. సార్. ఇంత౹ నా ఆదాయం మీద టాక్స్ పడటం ఖా౹ మే నంటారా? నేను అసెసీ తప్పక అవుతా ౹?"

ఇన్‌స్పెక్టర్ నవ్వాడు.

"పన్నులేని ఆదాయం పరిమితి ౹మీ జీతం రెండు వందలు పెట్టారు. మి౹ హా యింపులు చూడాలి. మీరు జీవిత ౹హ ఏమీ చెయ్యలేదుగదా."

"లేదు."

"గుడ్."

"బై సికిల్ ఉందా?"

"ఉందండీ."

"ఉందా! అయితే వాహనం అలవెన్స్ కింద ఆరొందలు మినహాయింపు ఇస్తారు. సారీ, మీరు అసెసీ కారు సుబ్బారావు గారూ!"

సుబ్బారావు ముఖంలో ఆనందం మటు మాయమయింది. ఈ రెండో జీవితాశయం కూడా కోతిలా వెక్కిరిస్తూ దూరదూరంగా అందకుండాపోతూంది. నలుగురిలో తను టాక్స్ అసెసీ అనిపించుకొనే సరదా, గౌరవమూ, తృప్తి తనకి లభించినట్టే లభించి తొలగిపోయాయి.

"సెలవు సుబ్బారావుగారూ, ఏమైనా, మీరు రిటరన్ దాఖలు చెయ్యండి."

కాఫీ కోసం ఎదురు చూడకుండా ఇన్‌స్పెక్టర్ వెళ్ళిపోయాడు. సుబ్బారావుకి మొట్ట మొదటిసారిగా తన సైకిల్ మీద చెడ్డకోపం వచ్చింది. దీనిమూలాన తనకి లభించబోయిన హోదా వాయిదా పడిపోయింది. జీవితంలో తను ఎప్పటికైనా ఇన్‌కంటాక్స్ అసెసీ అవుతాడా అసలు! పోనీ, రిటరన్‌లో తనకు సైకిల్ ఉందనే విషయం ఉదహరించకపోతే! ఛ! తనవంటి బాధ్యతాయుతుడైన ఉద్యోగి, నిజాయితీ పరుడైన పౌరుడూ చెయ్యవలసిన పనా అది! యదార్థవిషయాలు-అవి లాభం కలిగించినా, నష్టం కలిగించినా ఉదహరించకపోతే అది ఆత్మ ద్రోహమే. "పాడుసైకిల్ సైంధవుడిలా అడ్డుపడ్డది" అని విసుక్కున్నాడు సుబ్బారావు.

భోజనం చేసి ఆఫీసుకు వెళ్ళటానికి సైకిల్ బయటికి తీసినప్పుడు సుబ్బారావు సైకిల్‌ని తిట్టుకున్నందుకు పశ్చాత్తాపడ్డాడు. ఆ సైకిల్‌కీ, సుబ్బారావుకీ అవినాభవ సంబంధం ఉంది. అసలు సుబ్బారావుని అతని స్నేహితులందరూ సైకిల్ సుబ్బారావు అంటారు. దాన్ని రోజూ కష్టపడి తుడిచి శుభ్రంగా ఉంచుతాడు. దగ్గరి ఊళ్ళకు కేంపుకు కూడా ఆ సైకిలు మీదే వెళతాడు. దాన్ని ఎవరికీ అరువివ్వడు. అదే అతనికి పంచకళ్యాణి. అది కళ్యాణితో వచ్చింది. అంటే పెళ్ళిలో మామగారు ప్రజంట్‌గా ఇచ్చారు. అందువలన దాని మీద సుబ్బారావు ఒక సెంటిమెంట్ పెంచుకున్నాడు.

సుబ్బారావు సైకిల్ మీద చిత్రవిచిత్రమైన చేష్టలు చేస్తూ ఉంటాడనేది సర్వజన విదితం. అయితే అలా ఎందుకు చేస్తాడో ఎవ్వరికీ తెలియదు. అందువలన అతన్ని ఒక విలక్షణ వ్యక్తిగా జమకట్టి అతని స్నేహితులు నవ్వుకుంటూ ఉంటారు. అసలు విషయమేమంటే ఆ సైకిల్ అతనికి ఓసారి స్వారీ గుర్రంగా, ఓసారి స్కూటర్‌గా, ఇంకోసారి మోటార్‌కారుగా ఇలా వివిధరూపాలలో సాక్షాత్కరిస్తూంటుంది. సుబ్బారావు తాత తాసిల్దారు చేశాడు. ఆ రోజుల్లో ఆయన కాంపుకి గుర్రం మీద స్వారి చేసి వెళ్ళేవాడట. సైకిల్ మీద కాంప్‌కి వెడుతుంటే సుబ్బారావుకి తాతగారి వైభవం గుర్తుకొస్తూ ఉంటుంది. కాసేపు ఆ సైకిల్ స్వారీగుర్రంగా భావించి, దాన్ని శాయశక్తులా గుర్రపు నడక నడిపించి తనని రౌతుగా ఊహించుకుంటాడు. ఏ మోటారుకారో రయ్యిన వెనక నించి హారన్ మోగిస్తూ తనని హడలు గొడుతూ జర్రున ముందుకి దూసుకుపోతుంటే తనని ఆ మోటారుకారు డ్రైవరుగా ఊహించుకుని, సైకిల్ హాండిల్‌బార్‌ని స్టీరింగ్ చక్రంలా తిప్పుతాడు. ఏ స్కూటరో తనని అధిగమించి పోతుంటే, శక్తికొద్ది పెడల్ చేసి ఆగి, తనే స్కూటర్‌మీద పోతున్నట్లు భ్రమిస్తాడు. ఈ చర్యలన్నీ చూస్తున్న వాళ్ళకి సుబ్బారావు మనస్సులో భావాలు తెలీక, అతన్ని వింతవ్యక్తి కింద వాళ్ళు పరిగణిస్తారు. తన మానసికావస్థల కను

గుణంగా ఆ సైకిల్‌ని రకరకాలుగా భావించటం అతనికి అప్పుడప్పుడూ నవ్వుపుట్టిస్తూ ఉంటుంది. వయసు పెరిగినా ఆ ఊహాలు అలా కలలుగానే ఉండటం అతనికే వింతగా ఉంటుంది.

సైకిల్ పాతపడుతున్న కొద్దీ సుబ్బారావుకి దాని మీద మమకారం మరింత పెరగసాగింది. అది ఎప్పుడూ కొత్తదిగ ప్రకాశించాలని అతను శ్రమపడుతున్నా, దాని పాతదనంలోనే అతనికి ఆకర్షణ ఉంది. అది ఫారన్‌లో తయారయింది. బహుశా ఆ మోజుతోనే ఏమో, దాని విడి భాగాలు చాలామటుకు ఎవరో కాజేశారు. సుబ్బారావుకి జేబులో నాలుగు డబ్బులుంటే సైకిల్ కి ఏ పార్టో పోవటం రివాజుగ వస్తోంది. జనసమ్మర్థంలో బెల్‌కొట్టబోతే బెల్ ఒక్కోసారి ఉండదు. ఒకసారి లైట్‌కి బల్బ్ ఉండదు. ఒక్కొక్కప్పుడు డైనమా లైటు కనిపించదు. త్వరగా పోవాలని ఆఫీసునుంచి బయటికొచ్చి సైకిలెక్కబోతే సీటు ఉండదు. ఏ ఇంక్రిమెంటో వస్తే అది సైకిల్ మీద ఖర్చు చెయ్యకుండా ఇంటికి తీసుకుపోయే నమ్మకం అతనికి లేకుండా పోయింది. అయినా ఆ సైకిలంటే సుబ్బారావుకి అదో విధమైన అనుబంధం.

ఆ సాయంత్రం సుబ్బారావు ఇన్‌కం టాక్స్ ఆఫీసులో మీటింగ్‌కి వెళ్ళాడు అతను ఆ సంవత్సరం అసెసీ కాడని ధృవ పడిపోవటంవలన పరధ్యానంగా ఉన్నాడు మీటింగ్‌నుంచి బయటకొచ్చి సైకిల్‌కోసం చూసుకునేసరికి అతని గుండె గుభేలుమంది. అది తను పెట్టిన చోట లేదు అక్కడున్న సైకిళ్ళన్నీ చూసాడు కనిపించిన వారందర్నీ, తన సైకిల్ వర్ణించి, దానిని వాళ్ళు చూశారేమో అడిగాడు. ఆచూకి దొరకలేదు. అతని పై ప్రాణం పైనే పోయింది. కాళ్ళీడ్చుకుంటూ పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి రిపోర్టు యిచ్చాడు. ఇన్‌స్పెక్టర్ శాయశక్తులా వెదికిస్తానన్నాడు. కానీ సుబ్బారావుకి ఇంక ఆ సైకిల్ దొరుకుతుందన్న ఆశ ఏమాత్రం లేదు. అది తనకు కానుకగా వచ్చిందనీ, ఎలాగైనా దాన్ని తనకి తిరిగి చేర్చవలసిందని మరీ-మరీ ప్రార్థించి వచ్చాడు.

రోజులు గడిచిపోతున్నాయి. సైకిల్ ఆచూకీ మాత్రం దొరకలేదు. ఆఫీసుకి నడిచివెళ్ళటం కష్టంగా ఉన్నా సుబ్బారావుకి నడక తప్పటం లేదు. రిక్షా మీద వెళ్ళటానికి ఆర్థికంగా తగిన వెసులుబాటు లేదు. కొత్త సైకిల్—అంటే ఇంకొకటి. కొత్తది కాకపోయినా—కొనాలనే ఆలోచన సుబ్బారావు మనసులోనికి చొరబడ లేదు.

ఇలా వుండగా సుబ్బారావుకి ఇన్‌కం టాక్స్ ఆఫీసు నుంచి బ్లాంక్ రిటరన్ వచ్చింది. దానిని పూర్తి చేసి ఆఫీసులో దాఖలు చేసి వస్తుండగా ఇన్‌కంటాక్స్ ఇన్‌స్పెక్టర్ కనిపించి యోగ క్షేమాలు అడిగి సైకిల్ పోయినందుకు విచారం వెలిబుచ్చాడు.

"కొత్త సైకిల్ కొన్నారా?" అని అడిగాడు.

"లేదండీ." అన్నాడు సుబ్బారావు ముక్తసరిగా.

"కొంటారా?" అన్నాడు ఇన్‌స్పెక్టర్. అతని గొంతులో ఏదో ఆశ.

"ఎక్కడండీ! అది అసాధ్యమే. చాలా డబ్బు కావాలి కదా." ఇన్‌స్పెక్టర్ అతని చేతులు రెండూ పుచ్చుకుని "ఐతే, వచ్చే సంవత్సరం మీకు వాహనపు అలవెన్స్ ఉండదు. మీరు అసెసీ అవుతారు...." అన్నాడు. అతని ముఖంలో చిరునవ్వు తాండవించింది.

సుబ్బారావు ముఖాన్ని ఆచ్ఛాదించిన నీడ తొలగి పోయింది.

"అసెసీ!" అన్నాడు అర్థ స్వగతంగా భావావేశంతో.

"కంగ్రాట్సు!"

"థాంక్స్." తాడి ప్రమాణానికి పెరగబోతున్న తన హోదా తలుచుకుంటూ సుబ్బారావు మందస్మిత వదనంతో పోలీస్ స్టేషన్‌కి వెళ్ళాడు. అతన్ని చూడగానే పోలీస్ ఇన్‌స్పెక్టర్ "కంగ్రాట్స్! సుబ్బారావుగారూ, మీ సైకిల్ దొరికింది. చూపిస్తా రండి" అంటూ లోపలికి దారి తీసాడు.

సుబ్బారావు ఆశ్చర్యపోయాడు. "పోయిన సైకిల్ తిరిగి దొరికిందా!" అతను ఇన్‌స్పెక్టర్ చూపిస్తున్న సైకిలు వైపు దృష్టులు బరిపి నిశ్చేష్టుడయాడు. బందిపోటు దొంగలు చావ చితగ్గొట్టి వదిలిన బాటసారిలా ఉంది ఆ సైకిల్. చక్రాలు వంకర తిరిగి ఉన్నాయి. టైర్లులేవు. లైట్, బెల్ లేవు. సీటులేదు. గేర్ కేసు లేదు. చెయిన్ లేదు. దాన్ని చూస్తుంటే అతనికి ఏడుపు వస్తోంది.

"ఇది నా సైకిలేనంటారా?" దీనంగా, అనుమానంగా అడిగాడు సుబ్బారావు.

"సాక్షాత్తు! మీరు చెప్పిన గుర్తులున్నాయిగా మీరే చూసుకోండి." ధీమాగా అన్నాడు ఇన్‌స్పెక్టర్. అతని స్వరంలోని విజయగర్వం సుబ్బారావు నోరు నొక్కేసింది. అతను జాలిగా క్షతగాత్రుడైన యోధుడిలా ఉన్న తన సైకిల్ వైపు చూస్తూ నిలబడ్డాడు. సానుభూతితో అతని కళ్ళు చెమర్చాయి.

"మీ శ్రమకి థాంక్స్. కానీ ఇంక ఇది ఎక్కడున్నా ఒక్కటే. దీనితో నా ఋణం తీరిపోయింది." అన్నాడు బొంగురు గొంతుతో.

"అదేమిటండీ కాస్త ఖర్చు ఎక్కువయినా చక్కగా రిపేరు చేయించండి. నిక్షేపంగా పనికొస్తుంది. ఇది మీకు కానుకగా కూడా వచ్చిందన్నారుగా! గుర్తుగా వుంటుంది. మీరు ఇన్‌కం టాక్స్ అసెసీ ఐతే వాహన అలవెన్సు కూడా క్లెయిమ్ చేయవచ్చు." సలహా యిచ్చాడు ఇన్‌స్పెక్టర్.

తటాలున సుబ్బారావు సహనం నశించింది. అతని ఆశలన్నీ పటాపంచలవుతున్నాయన్నట్టు అనుభూతి పొందాడు. సర్వం మరచి గట్టిగా అరిచాడు—"మీ దయవల్ల నేను ఇన్‌కంటాక్స్ అసెసీని కాను....కాను....కాను.... ముమ్మాటికీ కాబోను."